


# ప్రతీకారం!

ఆదూరి వెంకటరమణ

పేషంట్లందర్నీ పంపి దీర్ఘంగా బద్ధకం విరుచుకున్నాను. రెండుచేతుల్ని ముందుకి గట్టిగాదులిపి మొహానికిపట్టిన చిరుచెమటను తుడుచుకున్నాను చేతి రుమాలుతో. కాలర్ సర్దుకొని టక్ సరి చేసుకొని టేబిల్ మీది ఉత్తరాలనుఅందు కున్నాను.

దాహం అవుతున్నట్ట నిపించింది. టేబిల్ మీది బెల్ కొట్టాను. మస్తాన్ వచ్చాడు,

"కోకోకోలా పట్రా"చెప్పాను. మస్తాన్ వెళ్ళిపోయాడు. ఒక కవరు చించాను.

గుండ్రటి నల్లని అందమయిన అక్ష రాలు చదవటం మొదలుపెట్టాను.

"డియర్ డాక్టర్!"

నమస్తే. అనుమానంకలిగినలైంగిక సమస్యలకు అడిగిన తోడనే తృప్తి కలిగే విధంగా, శ్రద్ధగా నాకు సమాధా నాలు వ్రాస్తున్నందుకు కృతజ్ఞతగావంద రూపాయలు పంపుతున్నాను. స్వీకరించ ప్రార్థన.

స్త్రీని మగవాడు యోని శీర్షంపై ముద్దుపెట్టుకున్నప్పుడు ఆ స్త్రీయొక్క యోనిలోని కొన్ని ద్రవాలు మగవాడి నోటిలోనికివెళ్ళే అవకాశంవుంది. నోటి లోనికి వెళ్ళిన ఆ ద్రవాలు మనిషికి ఏమయినా హాని కలిగిస్తాయా? దయచేసి సమాధానం వ్రాస్తారని ఆశిస్తున్నాను.

ఇలాంటి సమస్యలు ఇప్పటికిసెక్సు స్పెషలిస్టుగా డిస్పెన్సరీ తెరచినప్పటి నుండి కొన్ని వందలను ఎదుర్కొ న్నాను. సమాధానాలువ్రాసే ప్రత్యేక పద్ధతి కూడా అవలంభించాను.

అతను వ్రాసిన కవరులోగల తన చిరునామా రాసిన కవరును తీసాను. సమస్యలు రానేటపుడు వాటితోపాటు నా సమాధానంకోసం ఒక కవరు జత చేస్తుంటారు.

నా లెటర్ హెడ్ తీసుకొని రాయడం మొదలెట్టాను.

డియర్ ఫ్రండ్! వందరూపాయలు పంపినందుకుథాంక్స్ యోనిపై ముద్దులు పెట్టుకున్నప్పుడు సాధారణంగా ఈ అనుమానంవస్తుంటుంది. యోనిలోని రసాలు నాలుకకు తగిలినప్పటికీ ఏవిధ మయిన దుష్ఫలితమూలేదు. యోనిలో 'ట్రైకోమనస్ వజినాలిస్' అనేసూక్ష్మ జీవులుంటాయి. సాధారణంగా నోటిలో కూడా 'ట్రైకోమనస్ బుక్కాలిస్' సూక్ష్మజీవులుంటాయి. ఈసూక్ష్మజీవులు ఏ పరిస్థితిలోనైనా స్థానభ్రంశం చెందితే బ్రతకవు. అంచేత యోనిలోని ఏరసం నాలుకకు తగిలి నప్పటికీ ఎట్టివిధమయిన హానిలేదు. గమనించగలరు.

స్నేహశుభాకాంక్షలతో

'రమణ'

ఉత్తరం ముగించి మడిచి కవర్ లో పెట్టి అతికించి మస్తాన్ ను పిలిచి పోస్టు చెయ్యమన్నాను. అతను ఉత్తరాన్ని పట్టుకొని వెళ్ళాడు. మస్తాన్ తెచ్చిపెట్టిన కోకోకోలాను త్రాగాను.

తృప్తిగా వెనక్కువాలాను. కుర్చీకి జారగిలబడి.

ఏరోజు కార్యక్రమం ఆరోజుపూర్త వడం అంటేనేకష్టం.

ఏ సమస్యకయినాసమాధానంరాయక పోవడమో, ఏదైనా రోగిని మళ్ళారమ్మ నడమో జరిగితే వాటిగురించిఆలోచించ వలసి వస్తుంది. అంచేత ఏరోజుపని అరోజుకానిచ్చి తీరిగ్గా ఉండడం పరి పాటి.

కొంతసేపట్లో మస్తానొచ్చాడు. మస్తాను కొన్ని సమయాల్లో సలహాలి స్తాడు కూడా.

నవ్వుతూ ఎదురుగా కూర్చున్నాడు.

నా పనంతా అయి పోయింతర్వాత తీరిగ్గాకూర్చుంటే మస్తానొచ్చి బాతా ఖానీ వేయటం పరిపాటి. నాకూ మస్తాను మాటలంటే సరదాయే, కొంతరిలీఫ్ నిస్తాయి.

"సెక్సువిషయాలుఇందరికి రాస్తున్న మీరు పెళ్ళిచేసుకుంటే ఇంకాబాగారాస్తా రండీ" చనువుగా నవ్వుతూ అన్నాడు మస్తాను.

"నాకూ పెళ్ళి చేసుకోవాలనేవుంది వచ్చిన చిక్కేమిటంటే నాకు నచ్చిన అమ్మాయి తారస పడంలేదు." నాసమా ధానం రైటు కాదని మస్తానుకూతెలుసు కొందరికి కొన్నివిషయాలు తెలుసని తెలిసినా వారి దగ్గిరే ఆ విషయాన్ని గురించి అబద్ధం చెప్పితే సాధారణంగా తిరిగి అదే విషయం గురించి బలాత్క రించరు సమాధానంకోసం.

మరో అరగంట సరదాగాగడిపి 'క్లి నిక్'నుకట్టేయమని చెప్పి స్కూటర్ స్టా ర్ట్ చేసాను.



ఆదివారం సెలవురోజునాకు.

ఇంతకుముందు ఆదివారాలయితేసరదాగా మిత్రులతో ఏ పిక్చరుకో మరో పని కల్పించుకొనో గడిపే వాడ్ని.

కాని గంగాధర్‌గారి ఇంటిలోదిగినప్పటినుండీ ఆదివారాలు ఇల్లువిడిచి ఎక్కడికీ వెళ్ళాలని పించదు.

ఇంతకుముందు ఈ ఊర్లో రెండు ఇళ్ళు మారాను న్నాకు గంగాధర్‌గారి ఇల్లు బాగుందని పించింది.

గంగాధర్‌గారు లాయరు. ముప్పయ్యేళ్లుంటాయి. పిల్లలు లేరు. ప్రాక్టీసుమీద బాగా సంపాదించారట.

గంగాధర్‌భార్య "కుముదిని" గొప్ప అందగత్తె. ఇరవై అయిదేళ్ళుంటాయి. మనిషి సన్నగా వలపుజల్లులు కురిపించే మెరుపుతీగెలా వుంటుంది.

సన్నని బంగారుఛాయ. చెక్కిళ్ళ మీది కనీకనిపించని ఎరుపు మొటిమలు మొహానికి చక్కగా అందాన్నిస్తాయి,

బహుశ గంగాధర్‌గారిఇల్లు నాకు వచ్చడానికి కారణం కొంతవరకు 'కుముదిని' కూడా కావచ్చు.

ఆడదంటే ఇంతవరకూ బలహీనత లేదు.

అలా అయితే ఎప్పుడో పెళ్ళిచేసుకునేవాడ్ని.

కాని 'కుముదిని' అవయవపుష్టి అందంచూసింతరువాత నాలో స్త్రీ కోరిక బలంగా పెరగ సాగింది.

అందుకోసం 'కుముదిని' పొందు కోసం ఎదురు చూస్తున్నాను.

ఇంతవరకూ ఒక భాధ్యతగల వ్యక్తిగా ఎవరినీ ఆ దృష్టితో చూడలేదు. 'కుముదిని'నిచూసింతరువాత ఇంక నిగ్రహం సాధ్యం కాదని పించింది.

అందుకే ఆదివారాలు ఇంటిలో గడపడం అంటే సరదానాకు. 'కుముదిని'ని చూస్తూ.

'కుముదిని' ఎప్పుడూ ఇలాంటి కోర్కెలు కలగడానికి అవకాశం ఇవ్వ లేదునాకు. మనిషి ఎప్పుడూ గంభీరంగానే వుంటుంది.

భార్య భర్తలిద్దరూ అంత ఎక్కువ యిష్టంగా ఉండరు గంగాధర్, కుముదిని. గంగాధర్ ఎక్కువగా మాట్లాడే మనిషికాదు. అవసరం ఎంతవరకూ మాట్లాడాలో అంతవరకే మాట్లాడతాడు. ఆయనిది అదొకరకం మన స్తత్వం.

నేను వాళ్ళింట్లోకిదిగి పదిహేను రోజులు కావస్తుంది.

రోజు పూర్తిగాగడపటంఅదిమూడో సారి.

మిగతా రెండురోజులూ కాఫీకి పిలిచింది. సాయంత్రం కుముదిని.

ఆమె నవ్వుతున్నప్పుడు పళ్ళుతెల్లగా ముత్యాల్లా తళుక్కున మెరుస్తాయి.

ఆమెనడుస్తున్నప్పుడు వెనుకఅందం చూస్తే ఆ బ్రహ్మకయినా పుడుతుంది రిమ్మతెగులు.

భగవంతుడు ప్రసాదించిన తరాల్లో అదొకటి స్త్రీకి.

ఆ అవకాశంతో నయినా కొంత చేరువ కావచ్చునని.

నా ఊహ వాళ్ళకు వచ్చినట్లులేదు. పిల్లలకోసం తపిస్తున్నట్లూలేదు.

అదోరకం మనుషుల్లా కనిపిస్తారు వాళ్ళు.

ఆ రోజు 'సీనియర్' లాయరు దగ్గర సలహాకై ఇంట్లోంచి వెళ్ళాడు గంగాధర్.

ఇంట్లో 'కుముదిని' ఒక్కతే ఉంటుంది.

నాలో ఎన్నోకోరికలు మెదడ్ను దొలిచేస్తున్నాయి.

ఆమె ఊహలు, భావాలు ఎటువంటివి?

మనిషి ఆధునికంగానే ఉంటుంది.... మరిభావాలుకూడా అలాగే....(?)

"ఏమండీ" అంది కుముదిని పిలుపని తెలుసునాకు.

కాఫీకి రమ్మంటుందేమో.

"ఏమండీ"

"వస్తున్నానండీ" లుంగి సర్ధుకొని తలుపు తీశాను.

ఎదురుగా 'బ్రూ' కాఫీపొడి సీసాను పట్టుకొని నిలుచుంది కుముదిని.

"ఏం పిలిచారు?" అనుకోకుండా ఎదురుప్రశ్న వేశాను.

"ఈ మూతకొంచెంతీసి పెడుదురూ" సీసాను అందించింది.

సీసాను అందుకొంటూ వ్రేళ్ళు తగి లిద్దామనుకున్నాను. ఆ అవకాశం లేక పోయింది. అరచేతిలో సీసాను పట్టు కొని అందించింది.

సీసాను అందుకొని కొంతసేపు ప్రయత్నించి మొత్తానికి సాధించాను.

కుముదిని కృతంతోనే మళ్ళీ ఆలో చన్లోపడ్డాను.

ఎలాగయినా 'కుముదిని' నిఅడగాలి తవంటే ఇష్టమేనా అని కొంతసేపటికి కాఫీపట్టుకొని అందించింది కుముదిని.

ఈసారి అరచేతిలో పెట్టుకొనిఅంది ఇవ్వడానికికుదరనేలేదు వేడికాఫీనివచ్చిన అవకాశాన్ని జారవిడుచుకోకుండా కాఫీని అందుకొనేటప్పుడు సున్నితంగా చేతి వ్రేళ్ళను తాకాను.

మర్యాదకి "క్షమించండి" అన్నాను.

మొహమాటానికో మరెందుకో "పర్లేదు" అంది.

'పర్లేదు' అంటే–? నాలో కోటివీణా రవళులు.

"మీ కేం పని లేక పోతే అలా కూచోండి." అన్నాను.

"బట్టలుతకాలండీ" అంది.

"తర్వాత చేద్దుగాని లెద్దురూ" అని కొంచెం చనువుగా అనేసాను.

ఓ పది నిముషాలపాటు ఆ మాటా ఈ మాటాముచ్చటించుకున్నాం. ఆఖరికి నా పెళ్ళి మీదకు సంభాషణ మళ్ళింది.

"అవునూ ఇంతకీ మీరు ఇంకా పెళ్ళెందుకు చేసుకోలేదు?"

"నచ్చినమ్మాయి దొరక్క."

"నచ్చినమ్మాయంటే..?" ఎందుకో అనుమానం వ్యక్తం చేసింది? అవకా శం వచ్చిందినాకు.

"మీలా నచ్చిన అమ్మాయి దొరికితే తప్ప కుండా పెళ్ళాడతాను"

ఈ మాట నేనంటుంటే ఆమె తడ బడం కళ్ళారా చూశాను. ఆమెగోళ్ళు వేపు చూసుకుంటూ ఉండిపోయింది మాటాడకుండా. నేనే మళ్ళీకదిపాను. "ఏమండీ అలాఉండిపోయారూ?" అని.

"అబ్బే ఏంలేదు వస్తానుండండీ" అంటూలేచి పోయింది.

గతుక్కుమన్నాను.

అలా ఆమె ఒక్కసారే ఎందుకు పోయింది?

కొంపదీసి గంగాధర్‌తో గాని ఈ విషయం చెప్పదుకదా?

* * *

# 3

కుముదిని మీద ప్రతీకారం తీర్చు కోవాలి.

నన్ను అవమానించి తీవ్ర క్షోభకు గురిచేసింది.

తనకోరికను అసహ్యించుకోవడమే కాకుండా "దయతలచి చిన్నవాడివని కనికరించి వదిలేసున్నాను ఇక ముం దయినా నీ జాగ్రత్తలోనువ్వుండు, లేక పోతే మర్యాద దక్కదు. మళ్ళీ మరో మారు ఇలా జరిగిందంటే ఆయనతో చెప్పి బుద్ధి చెప్పించాల్సి వస్తుంది" ఇం తింత మాటలు అని నా హృదయాన్ని తూట్లు చేసింది.

నా కోరికను సున్నితంగా త్రోసి పుచ్చవచ్చుగా. దానికింత రభస చేయాలా?

ఏ కోరిక నయితే అసహ్యించుకుందో ఆ కోరిక తీరడానికే పరితపించేలా ఆమెనుచేయకపోతే ఈ అనుభవం దం డుగ. కుముదినికి గంగాధర్ ఉన్నంత కాలం పైవాడి అవసరంలేదు. పైవాడి అవసరం కలిగించాలంటే గంగాధర్‌ను చంపనైనా చంపాలి, లేక నపుంసకుడి నయినా చేయాలి.

చంపడం అంటే అంతతేలికయినది కాదు. మరి? మగసిరిలేని మనిషిగా గంగాధర్‌ను తయారు చేయాలి కొన్ని సమయాల్లో కొందరి మీద తీర్చుకోవా ల్సిన కసిని మరొకరి మీద ప్రయోగిం చాల్సి వస్తుంటుంది.

గంగాధర్‌ను నపుంసకుడ్ని చేయాలి. నా అనుభవంనేర్పిననేర్పరితనాన్నంతా ఉపయోగించయినా ఆమెమీదకసి తీర్చు కోవాలి.

గంగాధర్‌కు మానసికచికిత్స ప్రారం భించాలి. నవ్వుతూ మాట్లాడుతూనే నరకం చూపించాలి!

* * * *

"ఏమండీ! గంగాధర్‌గారూ ఎక్కడి కెళ్తున్నారూ?"

ఒకరోజు కుముదిని స్నేహితురాలిం టికి వెళ్ళింతరువాత ఇంట్లోంచి పైకి వెళ్ళిపోతున్న గంగాధర్‌ను పిలిచి అడి గాను.

"ఏంలేదోయ్ అలా పైకెళ్దామని" నవ్వుతూనే చెప్పారు జవాబు.

"వీలయితే మీతో కొంచెం మాటా డాలి" అన్నాను.

"చెప్పండిపర్లేదు" చనువుగానే అడిగాడు

"ఇక్కడ మాట్లాడేదికాదు నా గది లోకిరండి. కొంచెం ముఖ్యవిషయం"

"పదండి" అంటూ గదిలోకొచ్చి సోఫాలో కూర్చున్నాడు.

"చూడండి. ఎలా మాటాడాలో బోధ పడంలేదు. మీరేం అనుకోరుగా"

"ఏం అనుకోను చెప్పండీఅంటే." పెద్దగా నవ్వుతూ అన్నాడు,

"మీ దాంపత్య విషయాలు మాట్లాడు తున్నందుకు క్షమించండి"

"అబ్బబ్బ ఏన్నిసార్లండీ ఈ వేడు కోలు ?"

"వినండి; అయితే. మీ భార్య మీ ద్వారాసుఖపడ్డంలేదు."

"అలాగని ఎవరన్నారూ?"

"ఎవరూ అనక్కరలేదు. నేనుసెక్స్ స్పెషలిస్టును"

"అయితే"

"ముఖంచూసి చెప్పగలను. మీ భార్యను మీరు తృప్తిపరచలేక పోతు న్నారు. ఆ శక్తి మీలోలేదు. ఎప్పుడూ కోర్కు గొడవలతోనే సరిపోతుంది మీకు. మిమ్మల్ని కొంచెం పరీక్షించాలి మీకు అభ్యంతరంలేదుకదూ?మందులువాడండి

మానసిక రుగ్మతులు తగ్గుతాయి" ఏవంటా రన్నట్టు చూసాను గంగాధర్ వేపు.

నాకు కావాల్సిన ఫీలింగ్ అతని ముఖంలో స్పష్టంగా కన్పించింది. పరీక్షలు చేయడానికి అభ్యంతరం చెప్ప లేదు.

అన్ని పరీక్షలు ముగిసినట్టు నటించాను.

నిజానికి పరీక్షించింది ఏంలేదు.

అతనిలో మానసిక సంక్షోభం రేపాలి.

నపుంస కత్వానికి మెదటిరంగం తెరవాలి.

"పరీక్షల్లో తేలిందేమిటంటే మీకు తెలీకుండానే మీలో ఒక రోగంబయలు దేరింది. అది మీ సెక్సు జీవితానికి అవరోధం కలిస్తుంది. మీరు శాశ్వతంగా నపుంసకులై పోవడానికిబాటలువేస్తోంది. దాన్ని ఆదిలోనే అరికట్టాలి. ఈమాత్రలుతోపాటేమీరు నేనుచెప్పినట్టుచేయాలి చేస్తారా ?"

"చెప్పండి" నీరసంగా అన్నాడు. గంగాధర్.

"మీభార్యతో మీరు రోజుకి మూడు సార్లయినాకలవాలి. మీభార్య వొప్పుకోకపోయినా బలవంతంగానైనా వొప్పించాలి. అంతకీ ఎదురుతిరిగితే మీరువేశ్యలతో నయినా కలవాలి. లేకపోతే ఈ వ్యాధి నయంకావడం కష్టం తర్వాత మీయిష్టం".

అవకాశంఉన్నంతవరకూ భయపెట్టి పంపేసాను. నపుంసక కత్వానికి చాలా వరకు కారణాలు మానసిక మయిన భయాలు. రోజుకి మూడు పర్యాయాలు గంగాధర్ వయసులో ఉన్నవారు చేయడం అనర్థం, అరిష్టం, అసంభవం.

మూడు పర్యాయాల్లోనూ రెండు రెండు పర్యాయాలు విఫలం కావచ్చు. అదిచాలు నాప్లానుకి మొదటి మెట్టు. మానసికంగా నేను బలహీనుడిని అని గంగాధర్‌కు కలిగించాలి.

## 4

రాత్రి పదకొండయింది.

గంగాధర్ పడకగదిలోంచి బెడ్‌లైట్ వెలుగు వస్తోంది. అడుగులో అడుగు వేసుకుంటూ ఆగదితలుపుల కంతల్లోంచి చూసాను.గంగాధర్‌కు ముదిని శృంగారవీధిలో పడబోతున్నారు. వారు శృంగారంలోనికి దిగేవరకూ వోపికపట్టి నిలుచున్నాను. తలుపులమీద 'దబదబ' మని విరిగిపడిపోయేంతలా ఇనప రాడ్‌తో కొట్టాను.

నా గదిలోనికి ఒక్క అంగలో చేరి ముసుగు తన్నేసేను. అనుమానం రాకుండా.


**With Best Compliments of:**

HOTEL

SUN-N-SEA

[Fully Airconditioned]

VISAKHAPATNAM-530004.



The deeper we dig the higher we go

Supplying India and Foreign Countries with Quality minerals ; APMC moves forward in nation Building.

The Andhra Pradesh Mining Corporation Ltd

( A State Govt. Undertaking )

6-3-672, Panjagutta,
HYDERABAD-500 004,

*Suppliers of :*

***Barytes, Ball Clay, Chrysotile Asbestos Quartz Rock-Phosphate, Vermiculite.***

Grams : "MINICORP" Phone : 38402



సీతమ్మ సంతానం"లో జయసుధ, చలం

ఆ పరిస్థితిలో తలుపుల మీదకొట్టిన దెబ్బలు అతని మగసిరిమీద కొట్టిన ప్రతీకారపు సమ్మెట దెబ్బలని నాకు తెలుసు.

నగం నపుంసకుడవడానికి ఆదెబ్బలు చాలు.

మానసిక ఆందోళన కలిగించాలి.

అతడు నీరుకారిపోయేలా చేయాలి.

తలుపుల మీద శబ్దం గురించి తర్వాత రోజు అడిగాడు. ఏమీతెలియదనినంగనాచిలా అబద్ధమాడాను.

అతనుశృంగారంలోనికి దిగేముందు ఈదెబ్బలు గుర్తొస్తాయి. ఇలా పదిరోజులు వరుసగా చేసాను.

అతడు మానసికంగా ఎప్పుడో దిగజారిపోయాడు.

అతప్పుడుస్త్రీని సుఖపెట్టడానికి ఎందుకూ పనికిరాడు. కుముదిని మొహంలోని అసంతృప్తే తెలియజేస్తోంది. కుముదినికి చిరాకు ఎక్కువైంది. కోపంఅధికమైంది. ఈ అవలక్షణాలన్నీ సంసార సుఖం పొందని కారణంగానే అని నాకుతెలుసు. పగ తీర్చుకున్నాను. గంగాధర్‌ను నపుంసకుడ్ని చేసాను. పరోక్షంగా కుముదిని మీద ప్రతికారం తీర్చుకున్నాను. కుముదిని నావేపుచీదరింపుగా చూస్తుంటుంది ఇప్పుడు.

నేను గంగాధర్ ఇంట్లోదిగి అయిదు మాసాలు దాటింది. కుముదిని గంగాధర్‌ను ఒక పురుగును చూస్తున్నట్టు, ఎందుకలా నామెడకు గుదిబండలా తగిలావా అన్నట్టు ప్రవర్తిస్తోంది గంగా. ధర్ కుక్కిన పేనులా ఎక్కడో పడుంటాడు. రోజంతా అతని ప్రాక్టీస్ చిత్తుగా పడిపోయింది.

నాపగచల్లారింది.

కుముదిని కుమిలి ఏడ్వడమే నాకు కావాల్సింది. యాంత్రికంగా మరోపది రోజులుగడిచాయి.

నిద్రపోతున్న నన్ను ఎవరో తట్టి లేపారు. కళ్ళుతెరచిచూస్తే ఎదురుగా గంగాధర్, ప్రళయకాలరుద్రునిలా చింత నిప్పుల్లాంటి కళ్ళతో కటువుగా నావైపే చూస్తున్నాడు. అతనివాలకం చూసి గతుక్కుమంది నామనసు.

"లే. లేరాః దౌర్భాగ్యుడాః"గంగాధరే అన్నాడునన్ను అంతమాట. ఏంఏమయింది ? లేచికూర్చుంటూ అడిగాను అతని చేతిలో పిస్టల్‌ఉంది. గంగాధర్ దానిట్రిగ్గర్‌మీద చెయ్యివేసే ఉన్నాడు. ఏక్షణాన్నయినాకాల్చడానికన్నట్టు నాకంతా అయోమయంగాఉంది.

"ఏమండీః ఆవేశ పడకండి. అసలు విషయం ఏమిటి?" అడిగాను.

జేబులోని ఓ ఉత్తరాన్ని అందించాడు గంగాధర్. మడతలు విప్పి ఆ ఉత్తరాన్ని చదవడం మొదలు పెట్టాను.

"శ్రీవారికి,

కారణం ఏదైనా నన్ను గత కొన్ని రాత్రులనుండీ సుఖపెట్టలేకపోతున్నారు. ఏ 'స్త్రీ'కయినా చక్కని దాంపత్యసుఖంకంటే ఏదీ ఎక్కువకాదు. ముందు ముందు మీరు నన్ను సుఖపెట్టగలరన్న నమ్మకం నాకులేదు. మీరిలా తయారు కావడానికి చాలా వరకూ కారణం మనింట్లో అద్దెకుంటున్న జి.'రమణ' గారని మీకు తెలుసో తెలియదో కాని మస్తాను ద్వారా నాకంతా తెల్సింది.

మస్తాను నా అందాన్ని చూసిమురిసిపోయాడు. పెళ్ళిచేసు కుంటాను తనతో వచ్చేయమన్నాడు. నాకూ మస్తాను నచ్చాడు. అతని మగసిరి మరింత నచ్చింది. కడుపులో ఆకలి లేకపోయినా బ్రతక వచ్చునేమోకాని నా దృష్టిలో "మరో ఆకలి"కి తట్టుకోలేం అని నా వాదన. అంచేత మా ఇద్దరం ఈ ఊరి నుండి దూరంగా–మీకు అందనంత దూరంగా– పోతున్నాం.

మీరుబాధపడితే, క్షమించండినన్ను.

కుముదిని"

సాంతం చదివి తలపైకెత్తాను.సరిగా అప్పుడే గంగాధర్ పిస్టల్ ట్రిగ్గర్ నొక్కాడు, నావేపు గురిచూస్తూ, అతి దగ్గరనుండి.